మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

గురువారం THURSDAY | 20.3.2025 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 16 Pages: 16 | సంపుటి (Volume): 14 || సంచిక (Issue): 264 || వెల (Price) రూ.6.50



క్షేమంగా భూమికి చేరిన సునీతా విలియమ్స్

› 11


పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

ఈ ఏడాది (2025-26) బడ్జెట్

**3.04 లక్షల కోట్లు**

రెవెన్యూ వ్యయం: 2.27 లక్షల కోట్లు

మూలధన వ్యయం: 36.5 వేల కోట్లే!




స్టాంపులు, రిజిస్ట్రేషన్ల నుంచి...

**19 వేల కోట్లు**

ఈ ఏడాది అదనపు పిండుడు 5వేల కోట్లు

**69 వేల కోట్లు కొత్త రుణం**

నిరుటి కంటే 7,527 కోట్లు ఎక్కువ

బడ్జెటేతర అప్పు ఇంకెన్ని వేల కోట్లో!

ఎక్సైజ్ శాఖ నుంచి...

**50 వేల కోట్లు**

బడ్జెట్‌లో ఆరో వంతు మందుబాబుల దయే!





## 6 గ్యారెంటీలకు మంగళమే!

- మహిళలకు రూ. 2500 ప్రస్తావనే లేదు
- కొత్తవారికి రూ.500 గ్యాస్ సిలిండర్ లేనట్టే
- మిగిలిన రైతులకు రుణమాఫీ గోవిందా..
- ఈ సారైనా రైతులకు 'భరోసా' దక్కేనా?
- సన్నాల రైతులకు రేవంత్ సర్కారు సున్నం
- రైతు కూలీలకు భరోసా ఊసే కనిపించలేదు
- 'గృహజ్యోతి' స్కీమ్‌కు రూ.338 కోట్లు కోత
- ఇందిరమ్మ ఇండ్లకు నిధులు ఏ మూలకు?
- విద్యాభరోసాపై సర్కారు మౌనం!
- ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు పూర్తి అయ్యేదెప్పుడు?
- వృద్ధులకు 4 వేల పింఛన్ లేనట్టే!
- ఆర్టీసీ ఉచిత ప్రయాణమే ఊరట
- ఉద్యమకారులకు 250 గజాలెప్పుడు?

# ఎగవేత గ్యారెంటీ

## 2025-26 వట్టి మాటల భట్టి బడ్జెట్

'గారడీ చేస్తుండ్రు.. గడబిడ చేస్తుండ్రు..
తొండికి దిగుతుండ్రు..!
మొండికి పోతుండ్రు..'

తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న వేళ కాంగ్రెస్ నేతల పన్నాగాలపై నాడు కేసీఆర్ రాసిన పాట ఇది. అదే కాంగ్రెస్ సర్కార్ బుధవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను చూస్తే అప్పటికీ, ఇప్పటికీ దానితీరు మారలేదని తేటతెల్లమవుతున్నది. తానే ఇచ్చిన హామీలకు వరుసగా తూట్లు పొడుస్తూ వస్తున్న కాంగ్రెస్.. డిక్లరేషన్లను గాలికొదిలేసింది. ఇప్పుడిక గ్యారెంటీలను గంపగుత్తగా గాయబ్ చేసేందుకు సిద్ధమైంది. ప్రారంభించక కొన్ని, పైసా విదల్చక మరికొన్ని.. గ్యారెంటీల గొంతుకోసేందుకు సిద్ధమైంది.

ఖజానా దివాలా తీసిందని ముఖ్యమంత్రే చెప్పుకుంటూ తిరగడాన్ని జాతీయ మీడియా, ఆర్థికవేత్తలు అందరూ ఏకిపారేస్తున్న వేళ.. రూ.3 లక్షల కోట్లతో రాష్ట్ర బడ్జెట్‌ను అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. 15 నెలల్లో గాడితప్పిన ఆర్థిక వ్యవస్థ పద్దులోని ప్రతి పేజీలోనూ ప్రతిబింబించింది. అంకెల గారడీయే తప్ప.. దీర్ఘకాలిక వ్యూహమేదీ కనిపించలేదు. కొత్త పథకాల ప్రకటన లేదు. గత ప్రభుత్వ స్కీములకొనసాగింపునకూ సర్కారు సిద్ధంగా లేదు. కీలకరంగాలకు కేటాయింపుల్లేవు. ఖజానా బలోపేతంపై దృష్టిలేదు. పుట్టెడు అప్పులు, తట్టెడు అబద్ధాలే తప్ప.. ఇచ్చిన హామీలను అమలు చేసే ఆలోచనేదీ ప్రభుత్వ పద్దులో కనిపించలేదు. అప్రకటితంగానే ఆరు గ్యారెంటీలకు సర్కారు ఉరితాడు పేనుతున్నది.


## హామీలపై చేతులెత్తేసిన కాంగ్రెస్ సర్కారు

## ప్రభుత్వ ఉద్యోగులకు వేతన సవరణ లేనట్టే

రుణమాఫీ పూర్తికాకుండానే ప్రభుత్వం చేతులెత్తేసింది. చేయాలన్న ఉద్దేశమూ దానికి లేదని తేలిపోయింది. బడ్జెట్‌లో ఒక్క రూపాయీ కేటాయించలేదు. ఇక ఎకరానికి రూ.15 వేలు ఇస్తానన్న ప్రభుత్వం.. రైతుభరోసా ఆశలపైనా నీళ్లు చల్లింది. ఇప్పటికే రెండు పంట సీజన్లకు పాత రైతుబంధుతోనే సరిపెట్టిన సర్కార్.. ఈ ఏడాది ఇస్తానన్న భరోసాపైనా చేతులెత్తేసినట్టే కనిపిస్తున్నది. పింఛన్లు రూ.4 వేలు చేస్తానన్న 'చేయూత' గ్యారెంటీనీ అటకెక్కించింది. పథకం అమలుకు 27వేల కోట్లు అవసరం కాగా, కేవలం సగం నిధులతోనే సరిపెట్టింది. మహాలక్ష్మి కింద మహిళలకు ఇస్తానన్న రూ.2,500పై ప్రభుత్వ పద్దులో కనీస ప్రస్తావన లేదు. ఇక అంతోఇంతో అమలవుతున్న పథకాలకూ ఈసారి బడ్జెట్‌లో నిధుల కోత పెట్టింది. ఫ్రీ బస్ పథకానికి కేటాయింపులు తగ్గించింది. ఉచిత కరెంటు స్కీం 'గృహజ్యోతి'కి ఏకంగా 350 కోట్ల మేర నిధులు తగ్గించింది. గ్యాస్ సిలిండర్ సబ్సిడీకి మాత్రం నిరుడు ఇచ్చినట్టే ఈసారీ నిధులు కేటాయించింది. ఆరు గ్యారెంటీలను అమలు చేయలేనని విస్పష్టంగా ప్రకటించింది.

-బడ్జెట్‌పై ప్రత్యేక కథనాలు లోపలి పేజీల్లో...

- మూసీ ప్రక్షాళనకు బడ్జెట్లో సున్నా!
- ఆటోడ్రైవర్లకూ అరపైసా విదిల్చలే
- ఫ్యూచర్ సిటీకి వందకోట్లతోనే సరి
- బీసీ సబ్‌ప్లాన్ అమలుకు మంగళం
- ఎస్సీ సబ్‌ప్లాన్‌పైనా అంకెల గారడీ!
- ఎవుసానికి రూ.9,328 కోట్ల కోత
- పంటల బీమాకూ ఎగనామం!
- విద్యకు కేటాయింపు 7.57 శాతమే
- ఆరోగ్యశాఖకు కనీస నిధులియ్యలే
- నేతన్నకు బీమా లేదు, ధీమా లేదు
- అప్పులపై అబద్ధాలు పటాపంచలు
- ఏడాదికి చెల్లిస్తున్నది 30వేల కోట్లే!
- బడ్జెట్‌లో ప్రభుత్వం ఒప్పుకోలు




సోషియో ఎకనామిక్ సర్వే

### బంగారు బాట వదిలి కాటగలిసి..!

- తలసరిలో తగ్గిన దూకుడు › 7
- కేసీఆర్ పరిపాలనలో సగటున ఏటా 15.34 శాతం వృద్ధి నమోదు
- రేవంత్ పాలనలో అది 9.6 శాతమే
- ఏడాదిలోనే 5.4% తగ్గుదల

### జీఎస్డీపీ వృద్ధిరేటు నేలచూపులు

- కేసీఆర్ హయాం కన్నా 1.8% పతనం
- పడిపోయిన వ్యవసాయ రంగం వాటా
- పారిశ్రామిక రంగానిదీ అదే తీరు › 7



### సాగుకు దూరమైన మట్టి మనిషి

- ఏడాదిలో 4.6 శాతం మంది దూరం
- కేసీఆర్ హయాంలో సేద్యంపై ఆధారపడిన వారు 47.34 శాతం › 4
- 2024-25లో ఈ సంఖ్య 42.7%

# గ్యారెంటీల పాతర.. అబద్ధాల జాతర

సభలో రేవంత్ రంకెలు.. బడ్జెట్‌లో గారడీ అంకెలు

- కష్టాలు తీర్చేది కాదు.. కష్టాలు తెచ్చే బడ్జెట్
- ఆటోడ్రైవర్ నుంచి ఆడబిడ్డల వరకు అన్ని వర్గాలకు భట్టి బడ్జెట్‌లో మొండి'చెయ్యి'
- ఉద్యోగాలు కేసీఆర్‌వి.. కాగితాలు కాంగ్రెస్‌వి
- పీఆర్సీ ధ్యాస లేదు.. నోటిఫికేషన్ల ఊసు లేదు
- రేవంత్ పాలనా వైఫల్యానికిది నిలువుటద్దం
- ఢిల్లీకి మూటలు పంపడంపైనే ప్రత్యేక దృష్టి
- పదేండ్ల ప్రగతి రథ చక్రానికి సర్కారు పంక్చర్
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్



----: పదేండ్ల తర్వాత అసెంబ్లీలోకి వరి కంకులు :----

హైదరాబాద్, మార్చి 19 (నమస్తేతెలంగాణ): అసెంబ్లీ ఎన్నికల ముందు అఫిడవిట్లు ఇచ్చి..దేవుళ్ల మీద ఒట్టేసి మరీ ఓట్లేయించుకున్న కాంగ్రెస్, బడ్జెట్ సాక్షిగా ఆరు గ్యారెంటీలకు పాతరేసిందని, అసెంబ్లీ బడ్జెట్ ప్రసంగంలో అబద్ధాల జాతర నడిచిందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అన్ని రంగాలను దివాలా తీయించి ప్రతివర్గానికీ వెన్నుపోటు పొడిచిందని మండిపడ్డారు. ఇది కష్టాలు తీర్చే బడ్జెట్ కాదని, కష్టాలు తెచ్చేదని విమర్శించారు. బుధవారం శాసనసభ ఆవరణలోని మీడియా పాయింట్‌లో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేల బృందంతో కలిసి కేటీఆర్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పక్కన బెట్టి, మూసీ బ్యూటిఫికేషన్ పేరిట ఢిల్లీకి మూటలు పంపడంపైనే దృష్టి పెట్టిందని దుయ్యబట్టారు. ప్రజలను కష్టాల్లో ముంచుతూ పార్టీ కార్యకర్తలకు మాత్రం ప్రజాధనాన్ని దోచిపెట్టే కుట్రలు చేస్తున్నదని విమర్శించారు. పంటలు ఎండిపోయి అన్నదాతలు.. కడుపులు నిండక గురుకులాల విద్యార్థులు ఆత్మహత్యలు › 3వ పేజీలో

# మునుగుడే రియల్టీ

### బడ్జెట్‌లో కనిపించని ఉద్దీపన.. హైదరాబాద్‌ను మెప్పించని పద్దు

హైదరాబాద్ నగరంలో రూ.24 వేల కోట్లతో ప్రతిపాదించిన మెట్రో రైలు విస్తరణకు ప్రత్యేకంగా నిధులేమీ కేటాయించలేదు.

గతంలో సొంత నిధులతో వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేసిన హెచ్ఎండీఏ ఖజానా ఇప్పుడు దివాలా తీసినా సర్కారు నిధులిచ్చి ఆదుకునే ప్రయత్నం చేయలేదు.

బీఆర్‌ఎస్ హయాంలో చేసినట్టుగా కీలకమైన ఐటీ కారిడార్‌లో రోడ్లు, వంతెనలు, నాలాల వంటి మౌలిక వసతుల కల్పనకు పెద్దగా ప్రాధాన్యం కల్పించలేదు.

ఏడాది కాలంగా ప్రభుత్వం ఊదరగొడుతున్న ఫ్యూచర్‌సిటీ వైపునైనా రియల్‌ఎస్టేట్ రంగం వృద్ధి చెందేలా కేటాయింపులు చేయకుండా రూ.100 కోట్లతో సరిపెట్టారు.

- **మరి బడ్జెట్‌లో ఏంచేశారు?**

కూల్చివేతలే ఏకైక కార్యక్రమంగా అటు రియల్టర్‌ను, ఇటు కొనుగోలుదారుడిని బెంబేలెత్తిస్తున్న హైడ్రాకు మాత్రం వంద కోట్ల రూపాయలు కేటాయించారు. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్, ఆస్తిపన్ను ద్వారా అధిక ఆదాయాన్ని ఆశిస్తున్నట్టు పేర్కొనడం ద్వారా అటు ఇంటి యజమానులపై, కొనుగోలుదారులపై భారం మోపుతున్నట్టు సంకేతాలిచ్చారు.

ప్రభుత్వం తీరు ఇట్లా ఉంటే ఇక హైదరాబాద్ మహానగరంలో రియల్ ఎస్టేట్ కోలుకోవడం ఎట్లా? ఇదీ ఇప్పుడు రియల్టర్ల ప్రశ్న!

హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, మార్చి 19 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ మహా నగరంలో రియల్‌ఎస్టేట్ రంగం కోలుకునే అవకాశం లేదనే ఆందోళన వ్యక్తమవుతున్నది. గతమెంతో ఘనం... వర్తమానం శూన్యం... భవిష్యత్తు అయోమయం... అన్నట్టుగా హైదరాబాద్ మహానగర రియల్‌ఎస్టేట్– నిర్మాణరంగాల పరిస్థితి తయారైంది. ప్రభుత్వ ఖజానాకు ఆదాయాన్ని సమకూర్చడమే కాకుండా బహిరంగ మార్కెట్‌లోకి కరెన్సీని జొప్పించి నగదు ప్రవాహాన్ని పెంచడంలో రియల్‌ఎస్టేట్, నిర్మాణ రంగాలు కీలకపాత్ర పోషిస్తాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ రంగం › 5వ పేజీలో

### భవిష్యత్తు దారుణమే

అత్తెసరు నిధులతో ఒరిగేదేంది?

తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నారగోని ప్రవీణ్ › 5

## పసిపిల్లలను అమ్మేసే ముఠా గుట్టురట్టు!

- 16 మంది పిల్లలను కాపాడిన పోలీసులు
- మరో 9 మంది పిల్లల ఆచూకీ కోసం ఆరా
- సూత్రధారి సహా 27 మంది అరెస్టు
- అమ్మకాలపై జాతీయస్థాయిలో నెట్‌వర్క్
- ఆశావర్కర్, సూపర్‌వైజర్ మిలాఖత్
- కేసు వివరాలు వెల్లడించిన సీపీ

*హైదరాబాద్ సిటీబ్యూరో, మార్చి 19 (నమస్తే తెలంగాణ): పసిపిల్లలను విక్రయిస్తున్న అంతర్రాష్ట్ర ముఠా భారీ నెట్‌వర్క్‌ను రాచకొండ పోలీసులు ఛేదించి 16 మంది బాలలను రక్షించగా, మరో 9 మంది ఆచూకీ కోసం వెతుకుతున్నారు. గుజరాత్ నుంచి హైదరాబాద్‌కు పసిపిల్లలను విక్రయిస్తున్న ముఠాను గత నెలలో మల్కాజిగిరి ఎస్‌వోటీ, చైతన్యపురి పోలీసులు సంయుక్తంగా అరెస్ట్ చేశారు. ఆ ముఠాలోని నిందితులను విచారించగా ఐదు మాడ్యూల్స్ సమాచారం లభించిందని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు* › 13వ పేజీలో

## 'భగీరథ' ప్రయత్నం..



కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండలం కుకుడ గ్రామంలోని వాగులో 7 ఫీట్ల లోతు చెలిమె తవ్వి ఆ నీటిని బిందెలో నింపుకొంటున్న మహిళ. మండలంలోని పలు గ్రామాల్లో మిషన్ భగీరథ పథకం నిర్వహణను సర్కారు పట్టించుకోకపోవడంతో తాగునీటి సరఫరా లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. వాగులలోని చెలిమల నుంచి నీటిని తెచ్చుకుని తాగుతున్నారు. కుకుడ, బెజ్జూర్, కుశ్నపల్లి, నాగుల్వాయి, తదితర గ్రామాల్లో మిషన్ భగీరథ పథకం కింద ఇంటింటికీ నల్లాలు ఉన్నప్పటికీ నీటి సరఫరా లేక ఇబ్బంది పడుతున్నామని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఎర్రటి ఎండలో వాగులోకి వెళ్తూ ప్రతి రోజూ నీటి కోసం ఇబ్బంది పడుతున్నామని, ఇప్పటికైనా అధికారులు స్పందించి మిషన్ భగీరథ ద్వారా నీటిని సరఫరా చేయాలని కోరుతున్నారు.